క్లుప్తంగా

రేషన్‌కార్డుల సర్వే పరిశీలన



పరిశీలిస్తున్న చైర్‌పర్సన్ పెండ్రు రమ

మంథని: మున్సిపల్ పరిధిలోని ఆయా వార్డుల్లో జరుగుతున్న నూతన రేషన్ కార్డుల సర్వేను మున్సిపల్ చైర్‌పర్సన్ పెండ్రు రమ పరిశీలించారు. ప్రభుత్వం నుంచి వచ్చిన జాబితా ఆధారంగా అధికారులు సర్వే చేస్తున్నారు. మున్సిపల్ కమిషనర్ మనోహర్, కౌన్సిలర్లు, వార్డ్ ఆఫీసర్లు ఉన్నారు.

గ్రామాల్లో పరిశుభ్రత పాటించాలి



సెగ్రిగేషన్ షెడ్ పరిశీలిస్తున్న అధికారులు

ఎలిగేడు: మండలంలోని గ్రామాలు శుభ్రంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని ఎంపీడీవో భాస్కర్‌రావు, ఎంపీవో ఆరిఫ్ ఆదేశించారు. మండలంలోని నర్సాపూర్, నారాయణపల్లి, ఎలిగేడు గ్రామాల్లో గురువారం పర్యటించి పనులను పరిశీలించారు. ఆయా గ్రామాల్లో పారిశుధ్య పనులు, ఇంటింటా చెత్త సేకరణ, రోడ్డుకిరువైపులా చెత్త, చెదారం శుభ్రం చేయడం వంటి పనులు పరిశీలించారు. నర్సరీల్లో మొక్కల పెంపకానికి విత్తనాలు నాటే పనులు, సెగ్రిగేషన్ షెడ్లను పరిశీలించి కార్యదర్శులకు, సిబ్బందికి సలహాలు, సూచనలు అందించారు. ఈజీఎస్ టీఏ రంజిత్, కార్యదర్శులు లలిత, పాపయ్య, అంజలి, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

ఆటల్లో గెలుపోటములు సహజం



క్రీడాకారులతో మండల అధ్యక్షుడు శ్రీనివాస్

ఓదెల: ఆటల్లో గెలుపోటములు సహజమని బీజేపీ మండల అధ్యక్షుడు కారెంగల శ్రీనివాస్ అన్నారు. మండలంలోని కొలనూర్‌లో గురువారం రాణాప్రతాప్ యూత్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో వాలీబాల్ పోటీలు నిర్వహించారు. పోటీల్లో గెలుపొందిన విజేతలకు ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులు ప్రదానం చేశారు. కార్యక్రమంలో యూత్‌సభ్యులు పాల్గొన్నారు.

21వ తేదీన మందకృష్ణ మాదిగ రాక



మాట్లాడుతున్న థామస్ మాదిగ

సుల్తానాబాద్: జిల్లా కేంద్రంలో ఈనెల 21న ఎమ్మార్పీఎస్ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించనున్నట్లు రాష్ట్ర కార్యదర్శి గుండా థామస్ మాదిగ తెలిపారు. గురువారం సాయంత్రం సుల్తానాబాద్‌లోని రోడ్లు, భవనాల శాఖ అతిథి గృహంలో మాట్లాడారు. హైదరాబాద్‌లో ఫిబ్రవరి 7న నిర్వహించే లక్ష డప్పుల మహా ప్రదర్శన సభను విజయవంతం చేసేందుకు ఈనెల 21న పెద్దపల్లిలో సన్నాహక సదస్సు నిర్వహిస్తామని, సదస్సుకు ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ హాజరవుతారని పేర్కొన్నారు. జిల్లా నలుమూలల నుంచి తరలివచ్చి విజయవంతం చేయాలని కోరారు. సమావేశంలో ఎమ్మెస్పీ మండల అధ్యక్షుడు కనకం శంకర్, ఉపాధ్యక్షులు అట్లూరి గంగారం, ఎనగందుల నాంపల్లి, సంకనపల్లి లక్ష్మణ్, కలవల రాజు, కలవల అంజయ్య, తిప్పారంపు లక్ష్మణ్, ప్రవీణ్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

రోడ్డుభద్రత నియమాలు పాటించాలి



అవగాహన కల్పిస్తున్న ట్రాఫిక్ పోలీసులు

జ్యోతినగర్: రోడ్డుభద్రత నియమాలను ప్రతీఒక్కరు పాటించాలని రామగుండం ట్రాఫిక్ సీఐ రాజేశ్వరరావు అన్నారు. ఎన్టీపీసీ, ఎఫ్‌సీఐ క్రాస్ రోడ్డు వద్ద గురువారం ఆటోడ్రైవర్లకు రోడ్డుభద్రత వారోత్సవాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా డ్రైవర్లు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, ట్రాఫిక్ నియమ నిబంధనలు పాటించాలన్నారు. ప్రయాణికులతో మర్యాదగా వ్యవహరించాలని సూచించారు. ట్రాఫిక్ ఎస్సై సంతోష్‌కుమార్, పలువురు డ్రైవర్లు పాల్గొన్నారు.

మెరుగైన వైద్యం అందించాలి

- కలెక్టర్ కోయ శ్రీహర్ష



ఆస్పత్రిని పరిశీలిస్తున్న కలెక్టర్ కోయ శ్రీహర్ష

కాల్వశ్రీరాంపూర్: ప్రభుత్వ ఆస్పత్రుల్లో ఫ్రీ డెలివరీ సంఖ్యను పెంచాలని, పేషెంట్లకు మెరుగైన వైద్యం అందించాలని కలెక్టర్ కోయ శ్రీహర్ష వైద్యులకు సూచించారు. గురువారం మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆస్పత్రిని సందర్శించారు. ఔట్ పేషెంట్ల రిజిస్టర్‌ను పరిశీలించారు. మంగపేటలో ఇందిరమ్మ ఇళ్లు, రేషన్‌కార్డు, రైతు భరోసా సర్వేలు, ప్రభుత్వ పథకాల అమలుపై ఆరాతీశారు. ఇందిరమ్మ ఇళ్ల సర్వే త్వరగా పూర్తి చేసి ఈనెల 18న అర్హుల జాబితాను ఆయా గ్రామ పంచాయతీల్లో ప్రదర్శించాలని ఆదేశించారు. సాగు చేసే భూములకు రైతు భరోసా అందేలా జాబితా సిద్ధం చేయాలని, అర్హులైన ప్రతీ కుటుంబానికి రేషన్ కార్డు అందించాలని సూచించారు. కలెక్టర్ వెంట ప్రత్యేకాధికారి శ్రీమాల, తహసీల్దార్ ఎండీ వకీల్, డీటీ శంకర్, ఎంపీడీవో రామ్మోహనాచారి తదితరులు ఉన్నారు.

అర్హుల జాబితాను సిద్ధం చేయండి

ముత్తారం: ప్రభుత్వం చేపట్టిన నాలుగు పథకాల అమలుకు అర్హుల జాబితా సిద్ధం చేయలని కలెక్టర్ కోయ శ్రీహర్ష పేర్కొన్నారు. గురువారం ముత్తారంలో పర్యటించారు. పథకాల సర్వేను ఈనెల 17వరకు పూర్తి చేసి, తుది జాబితాను పంచాయతీ కార్యాలయం ఆవరణలో అతికించాలని ఆదేశించారు. తహసీల్దార్ సుమన్, ఎంపీడీవో సురేశ్, ఏవో అనూష, పలుశాఖల అధికారులు తదితరులు ఉన్నారు.

అవినీతికి తావులేకుండా అభివృద్ధి పనులు



అభివృద్ధి పనులు ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే విజయరమణారావు

సుల్తానాబాద్: గుంట భూమిలేని నిరుపేదలకు రాష్ట్ర ప్రభుత్వం ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పేరిట ఏడాదికి రూ.12 వేలు రెండు పంటల సమయంలో అందజేయడం జరుగుతుందని పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణారావు అన్నారు. సుల్తానాబాద్ పట్టణంలోని పూసాలరోడ్డులో రూ.38లక్షలతో చేపట్టే అభివృద్ధి పనులను గురువారం ప్రారంభించి మాట్లాడారు. ఈనెల 26 నుంచి రాష్ట్ర ప్రభుత్వం పేదలకు ఇందిరమ్మ ఇళ్లు, రేషన్‌కార్డులు, రైతుభరోసా అందించేందుకు అర్హులను గ్రామ సభల ద్వారా ఎంపిక చేయడం జరుగుతుందన్నారు. సుల్తానాబాద్ పట్టణాన్ని అన్నిరంగాల్లో అభివృద్ధి చేసేందుకు ప్రత్యేక కార్యాచరణ అమలు చేస్తున్నట్లు వివరించారు. అవినీతికి తావులేకుండా అభివృద్ధి పనులు చేస్తున్నట్లు వెల్లడించారు. ప్రజలు అభివృద్ధికి సహకరిచాలని కోరారు. మున్సిపల్ చైర్‌పర్సన్ గాజుల లక్ష్మీరాజమల్లు, విండో చైర్మన్ శ్రీగిరి శ్రీనివాస్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు సాయిరి మహేందర్, దామోదర్‌రావు, అబ్బయ్య గౌడ్, తిరుపతి, రాజేందర్, కిషోర్ పాల్గొన్నారు.

నియోజకవర్గ అభివృద్ధిపై సమీక్ష

ఎలిగేడు: మండలంలోని శివపల్లిలోని ఎమ్మెల్యే విజయరమణారావు నివాసంలో గురువారం సాయంత్రం పెద్దపల్లి నియోజకవర్గంలో పలు అభివృద్ధి కార్యక్రమాలపై పంచాయతీరాజ్‌శాఖ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. చేయాల్సిన అభివృద్ధి పనులపై చర్చించారు. నియోజకవర్గంలోని ఎంపీడీవోలు, ఎంపీవోలు, డీఈలు, ఏఈలు పాల్గొన్నారు.

యువత క్రీడలపై ఆసక్తి పెంచుకోవాలి



బహుమతి అందిస్తున్న మాజీ ఎమ్మెల్యే చందర్

గోదావరిఖని: యువత క్రీడలపై ఆసక్తి పెంచుకోవాలని రామగుండం మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు కోరుకంటి చందర్ అన్నారు. కార్పొరేషన్ 9వ డివిజన్ జనగామలో నిర్వహించిన కోరుకంటి ప్రీమియర్ లీగ్ గురువారంతో ముగిసింది. ప్రథమ బహుమతి ఖని స్టార్ టీమ్‌కు రూ.20వేలు, రెండో బహుమతి కింగ్స్ 8 టీమ్‌కు రూ.10వేలు, మూడో బహుమతి బద్రిపల్లి టీమ్‌కు రూ.5వేల నగదు బహుమతి అందజేశారు. కార్యక్రమంలో కార్పొరేటర్లు కుమ్మరి శ్రీనివాస్, జనగామ కవితసరోజిని, జేవీ రాజు, టోర్నమెంట్ నిర్వాహకులు జితేందర్, నాయకులు నారాయణదాసు మారుతి, బొడ్డుపల్లి శ్రీనివాస్, తోకల రమేశ్, ఇరుగురాళ్ల శ్రావణ్ పాల్గొన్నారు.

లబ్ధిదారుల ఎంపిక పారదర్శకంగా జరగాలి



సర్వేను పర్యవేక్షిస్తున్న కమిషనర్ వెంకటేశ్

పెద్దపల్లిరూరల్: ప్రభుత్వం ఈనెల 26నుంచి అమల్లోకి తేనున్న పథకాల కోసం అర్హులైన లబ్ధిదారుల ఎంపిక పారదర్శకంగా జరగాలని, ఎలాంటి పొరపాట్లు ఉండొద్దని మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్ ఆదేశించారు. పెద్దపల్లిలోని పలు వార్డుల్లో నిర్వహిస్తున్న సర్వేను గురువారం ఆయన ఆకస్మికంగా పర్యవేక్షించారు. ఈ నెల 23వ తేదీలోపు సర్వే పూర్తి చేయాలని సూచించారు. ఇంటి వద్దకు వచ్చే వార్డు అధికారులకు ప్రజలు సహకరించాలని కోరారు. వార్డు ఆఫీసర్ అశ్విత, సిబ్బంది సతీశ్, దిలీప్ తదితరులు ఉన్నారు.

సాగుతున్న డ్రైనేజీ పనులు..

పట్టణంలోని పలు ప్రాంతాల్లో డ్రైనేజీ పనులు కొనసాగుతున్నాయి. గతంలో ఉన్న వాటి స్థానంలోనే తిరిగి కొత్తగా డ్రైనేజీ నిర్మిస్తున్నారు. జెండా కూడలి ప్రాంతంలో చేపట్టిన పనులపై కొందరు వ్యాపారులు అభ్యంతరాలు వ్యక్తం చేయడంతో కమిషనర్ వెంకటేశ్ వారితో మాట్లాడి పనులు సాగేలా చర్యలు తీసుకున్నారు.

రేపు పెంచికల్‌పేట్‌లో ఉచిత వైద్యశిబిరం

గోదావరిఖని: కమాన్‌పూర్ మండలంలోని పెంచికల్‌పేట్‌లో ఈనెల 18న ఉచిత వైద్య శిబిరం నిర్వహించనున్నట్లు ఆర్జీ–2 జీఎం వెంకటయ్య గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రభావిత గ్రామమైన పెంచికల్‌పేట్ కమ్యూనిటీ హాల్‌లో శనివారం ఉదయం 9గంటల నుంచి వైద్య శిబిరం నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. అనంతరం జ్యూట్ బ్యాగుల శిక్షణ కూడా ప్రారంభిస్తామని చెప్పారు.

మున్నూరుకాపు సంఘం బలోపేతానికి సహకరించాలి



సభ్యత్వ నమోదు అందజేస్తున్న రాజమల్లు

సుల్తానాబాద్: మున్నూరుకాపు సంఘం బలోపేతానికి ప్రతీఒక్కరు సహకరించాలని సంఘం పట్టణ గౌరవ అధ్యక్షుడు గాజుల రాజమల్లు అన్నారు. పట్టణంలోని ఆర్యవైశ్య భవనంలో గురువారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. సంఘం సభ్యులందరూ ఐక్యంగా ఉండి, సంఘం అభివృద్ధికి పాటుపడాలని కోరారు. సంఘ భవనంతో పాటు స్థలాన్ని కొనుగోలు చేయాలని సభ్యులు తీర్మానం చేసి ఆమోదం తెలిపారు. అనంతరం సభ్యత్వ నమోదు కార్యక్రమం ప్రారంభించారు. సంఘం పట్టణ అధ్యక్షుడు బిరుదు రాధాకృష్ణ, కార్యనిర్వాహక కార్యదర్శి గాజుల అరుణ్‌కుమార్, గౌరవ సలహాదారులు శ్రీగిరి శ్రీనివాస్, గాజుల అంజయ్య, వీర లక్ష్మణ్, మాడిషెట్టి సాంబయ్య, గాదం సత్యనారాయణ, అమిరిశెట్టి తిరుపతి, కోశాధికారులుగా అల్లం సత్యనారాయణ, కందునూరి ముత్యాలును ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

మత్తు పదార్థాల నిర్మూలనకు కృషిచేయాలి

ఓదెల: మత్తు పదార్థాల నిర్మూలనకు ప్రతీఒక్కరు కృషి చేయాలని పొత్కపల్లి ఎస్సై దీకొండ రమేశ్ కోరారు. మండలంలోని అబ్బిడిపల్లె గ్రామంలో గురువారం మహిళలతో సమావేశం ఏర్పాటు చేశారు. ఎస్సై మాట్లాడుతూ గంజాయి, మత్తు పదార్థాల బారినపడకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు వివరించారు. ఎవరైనా గంజాయి, మత్తు పదార్థాలు తరలిస్తే తమకు సమాచారం అందించాలన్నారు.

సంక్షిప్త వార్తలు

• ఆయన నేత్రాలు సజీవం

యైటింక్లయిన్‌కాలనీ: రామగుండం కార్పొరేషన్ యైటింక్లయిన్‌కాలనీలో నివాసం ఉండే అరిగెల లక్ష్మీనారాయణ(90) గుండెపోటుతో గురువారం మృతి చెందాడు. ఆయన కుటుంబ సభ్యులు నేత్రదానానికి ముందుకు రాగా సదాశయ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నేత్రాలు సేకరించి హైదరాబాద్‌లోని ఎల్వీప్రసాద్ ఐబ్యాంకుకు తరలించారు. కుటుంబ సభ్యులను సదాశయ ఫౌండేషన్ అధ్యక్షుడు శ్రావణ్‌కుమార్, జాతీయ ప్రధాన కార్యదర్శి లింగమూర్తి, సభ్యులు అభినందించారు.

• స్మారకాన్ని కాపాడాలి

పెద్దపల్లిరూరల్: పెద్దపల్లిలోని మండల పరిషత్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన స్వాతంత్ర్య సమరయోధుల స్మారకాన్ని కాపాడాలని స్వాతంత్ర్య సమరయోధుల వారసుల సంఘం నాయకులు కోరారు. ఎంపీడీవో ఆఫీసుకు గురువారం వచ్చిన కలెక్టర్ కోయ శ్రీహర్షను కలిసి విన్నవించారు. 1972లో ఏర్పాటు చేసిన స్మారకం ఉన్న కార్యాలయాలను బస్ డిపో కోసం స్థలం బదలాయిస్తుండడంతో, ఈ స్మారకాన్ని సురక్షితంగా ఉండేలా ఏర్పాటుకు చొరవ చూపాలని జిల్లా సంఘం అధ్యక్షుడు వెంకటేశం, నాయకుడు శ్రీనివాస్ కోరారు.

• కళా సంఘాల సమీక్ష సమావేశం

యైటింక్లయిన్‌కాలనీ: గోదావరిఖని కళా సంఘాల సమాఖ్య 30వ వార్షిక వేడుకల సందర్భంగా గురువారం స్థానిక ఎస్సీ, ఎస్టీ సంఘం భవనంలో సమీక్ష సమావేశం నిర్వహించారు. సమావేశంలో వివిధ కళా సంఘాలకు చెందిన కళాకారులు పాల్గొని ఈనెల చివరి వారంలో నిర్వహించనున్న ఉత్సవాలకు సంబంధించిన పలు అంశాలపై చర్చించనున్నట్లు అధ్యక్షుడు రమణయ్య తెలిపారు. సంఘాల కమిటీ సభ్యులు రాజమౌళి, వెంకటి, శ్రీనివాస్, శేషిభూషణ్, అంజన్న చంద్రపాల్, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

• ఐఎఫ్‌టీయూ సదస్సు జయప్రదం చేయండి

రామగుండం: గోదావరిఖనిలో ఈనెల 18న జరిగే ఐఎఫ్‌టీయూ రాష్ట్ర సదస్సును జయప్రదం చేయాలని గురువారం పట్టణంలోని కార్యాలయంలో పోస్టర్ ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఐఎఫ్‌టీయూ జిల్లా కార్యదర్శి దాముక లచ్చన్న, ప్రతినిధులు రమేశ్, వెంకన్న, శంకర్, శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

ముగ్గుల పోటీ విజేతలకు బహుమతి




బహుమతి అందిస్తున్న నవీన్‌కుమార్

జూలపల్లి: మండలంలోని పెద్దాపూర్‌లో సంక్రాంతి, కనుమ పండుగను పురస్కరించుకొని యువజన నాయకుడు కల్లెపెల్లి నవీన్‌కుమార్ కురుమపల్లెలో మహిళలకు ముగ్గుల పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా మొదటి బహుమతి బొజ్జ లాస్య, రెండో విజేత లావణ్య, మూడో విజేత దివ్యకు బహుమతులు నవీన్‌కుమార్ అందజేశారు. పోటీల్లో పాల్గొన్న మహిళలు అందరికీ కన్సోలేషన్ బహుమతులు పంపిణీ చేశారు.

నేడు కల్యాణలక్ష్మి చెక్కుల పంపిణీ

ఎలిగేడు: మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో శుక్రవారం మధ్యాహ్నం పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణారావు ఆధ్వర్యంలో 30మంది లబ్ధిదారులకు కల్యాణలక్ష్మి చెక్కులు పంపిణీ చేయనున్నట్లు తహసీల్దార్ బషీరోద్దీన్ తెలిపారు. సకాలంలో లబ్ధిదారులు హాజరై చెక్కులను తీసుకోవాలని తహసీల్దార్ కోరారు.

వ్యవసాయ యోగ్యమైన భూమికి రైతుభరోసా



సర్వే నిర్వహిస్తున్న వ్యవసాయ అధికారులు, రెవెన్యూ అధికారులు

జ్యోతినగర్: రామగుండం నగరపాలక సంస్థ పరిధిలోని మల్కాపూర్‌లో గురువారం వ్యవసాయ రెవెన్యూ అధికారులు రైతుభరోసా పథకంపై వ్యవసాయ యోగ్యమైన భూమిని గుర్తించేందుకు సర్వే నిర్వహించారు. గ్రామంలో ప్లాట్లు, షెడ్యూల్ నిర్మించిన భూములను నిర్ధారించారు. 18న రామగుండం మండలంలోని ఏడు గ్రామాల్లో రైతు భరోసా విచారణ జరుగుతుందని పేర్కొన్నారు. కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారులు పాల్గొన్నారు.

రైతుభరోసాకు వివరాల సేకరణ

జూలపల్లి: రైతు భరోసా సర్వేకు స్థానిక తహసీల్దారు కార్యాలయంలో మండల వ్యవసాయాధికారి ప్రత్యూష, ఏఈవో రాకేశ్ గురువారం వివరాలు సేకరించారు. రైతు భరోసా ఇచ్చే భూముల్లో వేసిన పంటలు, నాలాగా మారిన భూములు, సర్కారు భూముల వివరాలు, గుట్టలు ఉన్న భూములకు సంబంధించిన సర్వే నంబర్ల సమాచారాన్ని రెవెన్యూ గిర్దావర్ సందీప్‌రెడ్డి అందజేశారు. శుక్రవారం నుంచి గ్రామాల్లో సర్వే నిర్వహించనున్నట్లు ఏఈవో రాకేశ్ వివరించారు.

భూసర్వే వేగవంతం చేస్తున్నాం



పొత్కపల్లిలో భూములు పరిశీలిస్తున్న సీఈవో నరేందర్

ఓదెల: మండలంలోని పొత్కపల్లి, కనగర్తి, ఓదెల, కొలనూర్ గ్రామాల్లో జెడ్పీ సీఈవో నరేందర్ ఆధ్వర్యంలో రైతుభరోసా పథకం కింద భూములను గురువారం పరిశీలించారు. 26న ప్రభుత్వం ప్రారంభించనున్న రైతుభరోసా పథకం విజయవంతం కోసం భూసర్వే వేగవంతం చేస్తున్నట్లు సీఈవో పేర్కొన్నారు. సాగుభూములు తప్ప రాళ్లురప్పలు, కొండలు, గుట్టలు రైతుభరోసాకు అర్హులు కావన్నారు. తహసీల్దార్ యాకయ్య, ఓదెల ఎంపీడీవో జీ.తిరుపతి, ఏవో భాస్కర్ పాల్గొన్నారు.



సుల్తానాబాద్: సుల్తానాబాద్ ప్రభుత్వ ఆసుపత్రిలో దంత వైద్యులు సమయానికి అందుబాటులో ఉండటం లేదని రోగులు ఆరోపిస్తున్నారు. నాలుగు రోజుల నుంచి ఖాళీ కుర్చీ దర్శనమిస్తోందని దంత సమస్యలు చూపించుకోవడానికి వచ్చిన రోగులు ఆరోపిస్తున్నారు. కనీసం రోగులను చూసేందుకు వచ్చినప్పుడు సైతం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇలాంటి ఉద్యోగులపై సంబంధిత ఉన్నతాధికారులు చర్యలు తీసుకోవాలని రోగులు కోరుతున్నారు. దీనిపై డీడీవో రమాదేవిని వివరణ కోరగా విధులు సక్రమంగా నిర్వహించాలని ఇప్పటికే ఆదేశించామని తెలిపారు.

వాట్సాప్ చేయండి..

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సాప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటినుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి 'సాక్షి' కృషి చేస్తుంది. పంపిన వారి పేరు, ఫొటో ప్రచురిస్తాం.

మా ఫోన్ నంబర్లు: 97053 46608, 98499 71500

జాతీయ ఎస్సీ కమిషన్ సభ్యుడికి సన్మానం



సన్మానిస్తున్న ఆర్జీ–3 జీఎం సుధాకర్‌రావు

రామగిరి: జాతీయ ఎస్సీ కమిషన్ సభ్యుడు వడ్డేపల్లి రాంచందర్‌రావును గురువారం ఆర్జీ–3 ఏరియా జీఎం నరేంద్ర సుధాకర్‌రావు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వారికి పుష్పగుచ్ఛం అందించి నూతన సంవత్సర, సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం సింగరేణి సంస్థకు సంబంధించిన ఆంగ్ల సంవత్సర నూతన క్యాలెండర్‌ను అందజేశారు.

కలెక్టర్‌ను కలిసిన ఆర్జీ–3 జీఎం

కలెక్టర్ కోయ శ్రీహర్షను గురువారం ఆర్జీ–3 జీఎం నరేంద్ర సుధాకర్‌రావు జిల్లాకేంద్రంలోని కలెక్టర్ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం సింగరేణి సంస్థకు సంబంధించిన నూతన క్యాలెండర్‌ను అందజేశారు.

ఎస్సారెస్పీ చివరి ఆయకట్టుకు సాగునీరు



కాలువ నీటిని పరిశీలిస్తున్న సారయ్యగౌడ్

కాల్వశ్రీరాంపూర్: ఎస్సారెస్పీ చివరి ఆయకట్టుకు కాలువ నీరు గురువారం చేరుకుంది. ఎస్సారెస్పీ ఆయకట్టు చివరి భూములకు సాగు నీరందేలా పెద్దపల్లి ఎమ్మెల్యే విజయరమణారావు ఆదేశాలు జారీ చేశారు. దీంతో సుమారు నెలరోజుల నుంచి మాజీ ఎంపీపీ సారయ్యగౌడ్, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు గాజనవేన సదయ్య కాలువల వెంట తిరుగుతూ ముళ్లపొదలు, పూడిక తీయించారు. ఎట్టకేలకు కాలువ చివరి భూములకు సాగు నీరందడంతో రైతులు హర్షం వ్యక్తం చేశారు. కాలువనీటి కోసం కృషి చేసిన ఎమ్మెల్యే, మాజీ ఎంపీపీ, కాంగ్రెస్ మండల అధ్యక్షుడికి ఆయకట్టు రైతులు కృతజ్ఞతలు తెలిపారు. కాంగ్రెస్ నాయకులు అఖిలేశ్, తాల్లపెల్లి మొగిలి, మోహన్‌రెడ్డి, పరకటి సదానందం, నూనె రాజు, జక్కుల కొమురయ్య, కోట నరేశ్ పాల్గొన్నారు.

శ్రీసీతారామ సేవాసమితి చేయూత

జ్యోతినగర్: పూటగడవని స్థితిలో మంచానికే పరిమితమైన ఓ బాధితుని కుటుంబానికి చేయూతనిచ్చింది ఎన్టీపీసీలోని శ్రీసీతారామసేవా సమితి. వివరాల్లోకి వెళ్తే.. మంచిర్యాల జిల్లా మందమర్రిలోని రామకాలనీలో నివాసం ఉంటున్న మల్లేశ్ అనే నిరుపేద వ్యక్తి భార్య, ముగ్గురు పిల్లలతో కలిసి నివసిస్తున్నాడు. ఐదునెలల క్రితం జరిగిన రోడ్డు ప్రమాదంలో వెన్నెముకకు శస్త్రచికిత్స జరిగింది. ఇందుకు రూ.లక్షల్లో ఖర్చయింది. దీంతో ఆర్థిక సమస్యలతో కొట్టుమిట్టాడుతున్నారు. సమాచారం తెలుసుకున్న ఎన్టీపీసీలోని శ్రీసీతారామసేవా సమితి అధ్యక్షురాలు గోలివాడ చంద్రకళ, తన బృందం సభ్యులతో దాతల సహకారంతో సేకరించిన మొత్తంతో బాధితుడి ఇంటికి వెళ్లారు. 50కేజీల బియ్యంతో రెండునెలలకు సరిపడా నిత్యావసర వస్తువులు అందజేశారు. మెడకు మాలీష్ చేయడానికి బాడీ మసాజ్ యంత్రం సమకూర్చారు. సమితి సభ్యులు కంది సుజాత, రమాదేవి ఉన్నారు.

ఆర్థికసాయం అందజేత

ఫెర్టిలైజర్‌సిటీ/గోదావరిఖనిటౌన్: గోదావరిఖని 14వ డివిజన్ చైతన్యపురి కాలనీకి చెందిన తప్పెట్ల సాజన్య అనే నిరుపేద విద్యార్థికి వీహెచ్ఆర్ ఫౌండేషన్ ఆర్థికసాయం అందించింది. సాజన్య తల్లి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందింది. తండ్రి కిడ్నీ వ్యాధితో బాధపడుతూ వరంగల్ ఎంజీఎం ఆసుపత్రిలో డయాలసిస్ చికిత్స పొందుతున్నాడు. సరిగా నడవలేని తమ్ముడు ఉన్నాడు. కాగా సౌజన్యకు లాసెట్‌లో మంచి ర్యాంకు వచ్చింది. ఆమె పరిస్థితి తెలుసుకున్న ఫౌండేషన్ వ్యవస్థాపకుడు హరీశ్‌రెడ్డి వెంటనే స్పందించారు. సభ్యులతో కలిసి రూ.7వేలతో పాటు 50కేజీల బియ్యం అందించారు. భవిష్యత్‌లో సౌజన్యకు అండగా ఉంటామన్నారు. వీహెచ్ఆర్ ఫౌండేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

రైల్వే కాంట్రాక్ట్ కార్మికులకు అలవెన్సులు అమలు చేయాలి



వినతిపత్రం అందజేస్తున్న కార్మికులు

రామగుండం: రైల్వే కాంట్రాక్టు కార్మికులకు కార్మిక చట్టం ప్రకారం వేతనాలు, అలవెన్సులు చెల్లించాలని గురువారం రైల్వే క్యాజువల్ కాంట్రాక్టు, ఆల్ హమాలీ వర్కర్స్ యూనియన్ (సీఐటీయు అనుబంధం) కార్మికులు రైల్వే అధికారితో పాటు సంధ్య కన్‌స్ట్రక్షన్ ప్రతినిధికి వినతిపత్రం అందజేశారు. కాంట్రాక్టు కార్మికులకు పీఎఫ్, ఈఎస్ఐ అమలు చేయాలన్నారు. సీఐటీయూ ప్రతినిధి రామాచారి, భిక్షపతి, అశోక్, తిరుపతి, ప్రదీప్ ఉన్నారు.

క్షయవ్యాధిపై అవగాహన

కాల్వశ్రీరాంపూర్: క్షయ సోకిన పేషెంట్లు క్రమం తప్పకుండా 100 రోజులు మందులు వాడుతూ సంపూర్ణ ఆరోగ్య వంతులు కావచ్చని, క్షయను నిర్మూలించే క్రమంలో ప్రజలు అవగాహన పెంచుకోవాలని టీబీ సూపర్‌వైజర్ శ్రీనివాస్ అన్నారు. మండలంలోని మంగపేట, వెన్నంపల్లి గ్రామాల్లో గురువారం టీబీ చికిత్స, నిర్మూలన, వ్యాధి వ్యాప్తి, లక్షణాలపై అవగాహన కల్పించారు. హెచ్ఈవో ఆరెపల్లి లక్ష్మణ్, ఎంఎల్‌హెచ్‌పీ అమృత భవాని, ఏఎన్ఎం బాగంటి శైలజ పాల్గొన్నారు.

ఎల్‌వోసీ అందజేత

ముత్తారం: మండలంలోని కేశనపల్లికి చెందిన పాశం రాజమ్మ గుండె నొప్పితో హైదరాబాద్ నిమ్స్ ఆస్పత్రిలో చికిత్స పొందుతోంది. వైద్యఖర్చుల కోసం దరఖాస్తు చేసుకోగా మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు రూ.2.50లక్షల విలువైన ఎల్‌వోసీని మంజూరు చేయించారు. గురువారం కాంగ్రెస్ నాయకులు బాధిత కుటుంబానికి ఎల్‌వోసీ అందజేశారు.